# రుద్రంపూర్ వజ్రాల గుట్టపై క్విట్ ఇండియా దినోత్సవం

**జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించిన ఐఎన్టీయూసీ నాయకులు**

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న పుర ప్రముఖులు**



**కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**

క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకుని చుంచుపల్లి మండలంలో రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్‌లోని వజ్రాల గుట్టపై ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడరు. క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి తో1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా "చేయి లేదా చావు" అనే నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చారని, మరుసటి రోజు నుంచి దేశవ్యాప్తంగా ఈ ఉద్యమం ఉధృతమైందని నాయకులు గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం వేలాది మంది కార్మికులు, యువత, మహిళలు జైలు శిక్షలు, లాఠీ దెబ్బలు సైతం లెక్కచేయకుండా పోరాడారని తెలిపారు.క్విట్ ఇండియా ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక మలుపుగా నిలిచిందని, మహాత్మా గాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి పోరాట స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**-26 ఫీట్ల జాతీయ జెండా**

2022 ఆగస్టులో రజాక్ ఆధ్వర్యంలో వజ్రాల గుట్టపై 26 ఫీట్ల జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ఇక్కడ జెండా ఆవిష్కరణ జరుగుతోంది. జాతీయ జెండా దేశ గౌరవానికి, స్వాతంత్ర్యానికి, ఐక్యతకు ప్రతీక అని, గుట్టపై సెల్యూట్ చేయడం ద్వారా దేశభక్తి, కార్మికుల ఐక్యతను చాటవచ్చని నాయకులు పేర్కొన్నారు.జెండాలోని కాషాయం త్యాగాన్ని, తెలుపు శాంతి-స్వచ్ఛతను, ఆకుపచ్చ సంపద-విశ్వసనీయతను, మధ్యలోని అశోక చక్రం నిజాయతీని సూచిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, గౌతమ్, జునేద్, ఆరె నాగభూషణం, బూరుగుల హనుమంతరావు, బోలె, విశాల్, సాగర్, చోటే, దినేష్, దిలీప్, పృథ్వి, హరీష్, ఫాతిమా, సపురా, ప్రవీణ్, శివ, నిశాల్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు కొమరం భీం ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం



**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి**

**అడవి బిడ్డల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం**

**ఆదివాసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు అండగా ఉంటాం**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**

ఆదివాసీ హక్కుల రక్షణకు, గిరిజన ప్రాంతాల సమగ్ర వికాసానికి నిరంతరం శ్రమిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద గల పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన అమరుడు కొమరం భీమ్ పోరాట పటిమ ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఏజెన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సుదీర్ఘ భూ సమస్యలు, పోడు భూముల వివాదాల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూనే, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అమరుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# జల్, జంగల్, జమీన్ హక్కులను కాపాడుకుందాం

**పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి**

**అటవీ చట్టాల సవరణ కుట్రలను తిప్పికొడతాం**

**కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ కే సాబీర్ పాషా**





**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**

అడవి, భూమి, ఆత్మగౌరవం కోసం గిరిజనులు సాగించిన వీరోచిత పోరాటాలను కొనసాగిస్తూ, హక్కుల పరిరక్షణకు ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో ఉన్న విప్లవ వీరుడు కొమరం భీమ్ విగ్రహానికి సిపిఐ నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాలుగా అడవినే నమ్ముకుని జీవిస్తున్న గిరిజనుల హక్కులను కాలరాచేలా పాలకుల తీరు ఉందన్నారు. సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేసి గిరిజన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు జరుగుతున్న కుట్రలను ప్రజలంతా కలిసికట్టుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జల్, జంగల్, జమీన్ కోసం ప్రాణాలర్పించిన కొమరం భీమ్ వీరోచిత పోరాట స్ఫూర్తితో గిరిజనుల ఆత్మగౌరవ రక్షణకు, హక్కుల సాధనకు భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం




**కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఇండియన్ స్కాట్ అండ్ గైడ్(ఎస్ జీ ఎఫ్ )భద్రాద్రి ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ఇల్లెందు క్రాస్ రోడ్డు వద్ద ఆవిష్కరణ జరిగింది. ఆదివాసీల ఆరాధ్య దైవం,దివంగత కొమురం భీమ్ విగ్రహంనకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన ఆదివాసీలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎస్ జీ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు చుంచు అంజమ్మ, కే .కళావతి, యశోద, లోతువాగు పంచాయతీ వార్డు మెంబర్ పద్దం ఉమా తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు

**- అమ్మవారికి బోనం సమర్పించిన లోగాని శ్రీనివాస్, కే. కళావతి**



**కొత్తగూడెం ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగను కొత్తగూడెం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు నిర్వహించిన బోనాల ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ తెలంగాణ రాష్ట్ర లైఫ్ మెంబర్ కే. కళావతి బోనమెత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ రాణి, వార్డు సభ్యుడు లగడపాటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ అన్వర్, బీజేపీ కార్పొరేటర్ చెరకు భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.బోనాల ఊరేగింపుతో శ్రీనగర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.

# 12వ వేజ్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి

**నేడు కొత్తగూడెం జీఎం కార్యాలయం వద్ద ధర్నా**

**ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్మికులు భారీగా తరలిరావాలి : ఎండీ రజాక్**

**కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**



సింగరేణి సంస్థలో 12వ వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ తెలిపారు.సింగరేణి వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం వద్ద సాయంత్రం 3 గంటలకు ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 12వ వేజ్ బోర్డు ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ధర్నాకు ఐఎన్‌టీయూసీ సెంట్రల్, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ కార్యదర్శులు, ఇన్‌చార్జ్‌లు, కమిటీ సభ్యులు, సూపర్‌వైజర్లు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎండీ రజాక్ పిలుపునిచ్చారు.జేఏసీ సభ్యులు, సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ సభ్యులు, ఫిట్ కార్యదర్శులు, ట్రెజరర్లు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్ అయిన 12వ వేజ్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**కొమరం భీం విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించిన ఎమ్మెల్యే కూనంనేని**

**కొమరం భీం సర్కిల్‌గా నామకరణం..**

**ఆదివాసీ జెండా ఆవిష్కరణ**

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**

ఆదివాసీ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొమరం భీం సర్కిల్ వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గిరిజన విప్లవ వీరుడు కొమరం భీం పునర్నిర్మిత విగ్రహాన్ని ఎమ్మెల్యే కూనంనేని పునఃప్రతిష్ఠించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా సదరు



ప్రాంతాన్ని 'కొమరం భీం సర్కిల్'గా నామకరణం చేశారు. ఆదివాసీ నాయకులు కొమరం బుచ్చయ్య, కుంజ సమ్మయ్య ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ సంప్రదాయ పాటలు, నృత్యాలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మా రింది.అనంతరం జరిగిన సభలో ఆదివాసీ స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆత్మగౌరవ పోరాటాలకు కమిటీ ఎల్లప్పుడూ అం డగా ఉంటుందని తెలిపారు. 'జల్, జంగల్, జమీన్' కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన అమరవీరుడు కొమ రం భీం ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగా లని నాయకులు కోరారు.ఈ వేడుకల్లో ఆదివాసీ తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, ఆదివాసీ సోదర సోదరీ మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి కార్మికుడు కదం తొక్కాలి

**జైల్‌భరోను జయప్రదం చేయాలి**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్**



**కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**

కార్మికులు, కర్షకుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న పోరాటంలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆగస్టు 10న జైల్‌భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పిలుపునిచ్చారు.కొత్తగూడెం పట్టణంలోని కార్మికుల షాపింగ్ మాల్స్, పని ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు మెరుగైన కూలి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని రమేష్ అన్నారు. ఆగస్టు 10న కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించే భారీ ధర్నా, జైల్‌భరో కార్యక్రమానికి వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు లిక్కి బాలరాజు, నాయకుడు నసూర్ పాషా, వివిధ షాపింగ్ మాల్స్ కార్మికులు పాల్గొన్నారు.

# సాగుదారులపై దాడులు దౌర్జన్యాలను ప్రతిఘటించాలి

**ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుంట్రలను అడ్డుకుంటాం**

**గ్రామీణ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు విఫలం**

**ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను సమిష్టిగా అడ్డుకుందాం**

**ఇల్లందు, గుండాల ప్రాంతాల్లో నూతన భూగర్భగనులు ఏర్పాటు చేయాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**ఏజెన్సీ మండలాల్లో ఉత్సాహంగా నాలుగో రోజు ప్రజాచైతన్య యాత్రలు**




**లక్ష్మీదేవిపల్లి (తెలంగాణ వాణి)**

ఏజెన్సీ గ్రామాలతో మిళితమైవున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులకు వారు సాగు చేసుకుంటున్న భూములపై తక్షణమే హక్కులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర నాలుగో రోజైన ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టి పల్లిలో ప్రారంభమైంది. అక్కడ నుండి సంపత్ నగర్, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు మండలం, ఇల్లందు పట్టణాల మీదుగా యాత్ర ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా భూములను నమ్ముకుని జీవిస్తున్న పోడు సాగుదారులపై అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖలు కక్షపూరితంగా దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడటం దారుణమన్నారు. సాగు భూములను లాక్కోవడం అటవీ హక్కుల చట్టాన్ని తీవ్రంగా నీరుగార్చడమేనని మండిపడ్డారు. గ్రామీణ పేదలకు ఏకైక ఆధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని దశలవారీగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు సాగుతున్నాయని విమర్శించారు. ఏండ్లు గడుస్తున్నా మారుమూల గ్రామీణ ప్రాంతాలు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని, సరైన రోడ్డు మార్గాలు లేక ప్రజలు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ, దేశ సంపదను బడాబాబులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణే ధ్యేయంగా బద్లావ్ జరూరీ హై నినాదంతో ప్రజా



చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 1న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, వి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, దేవరకొండ శంకర్, మండల కార్యదర్శులు దీటి లక్ష్మీపతి, కొమరం హన్మంతరావు, వాగబోయిన రమేష్, బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 10 । ఆగస్టు । 2026

# రుద్రంపూర్ వజ్రాల గుట్టపై క్విట్ ఇండియా దినోత్సవం

**జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించిన ఐఎన్టీయూసీ నాయకులు**

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న పుర ప్రముఖులు**



కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకుని చుంచుపల్లి మండలంలో రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్‌లోని వజ్రాల గుట్టపై ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడరు. క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి తో1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా "చేయి లేదా చావు" అనే నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చారని, మరుసటి రోజు నుంచి దేశవ్యాప్తంగా ఈ ఉద్యమం ఉధృతమైందని నాయకులు గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం వేలాది మంది కార్మికులు, యువత, మహిళలు జైలు శిక్షలు, లాఠీ దెబ్బలు సైతం లెక్కచేయకుండా పోరాడారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక మలుపుగా నిలిచిందని, మహాత్మా గాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి పోరాట స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**-26 ఫీట్ల జాతీయ జెండా**

2022 ఆగస్టులో రజాక్ ఆధ్వర్యంలో వజ్రాల గుట్టపై 26 ఫీట్ల జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ఇక్కడ జెండా ఆవిష్కరణ జరుగుతోంది. జాతీయ జెండా దేశ గౌరవానికి, స్వాతంత్ర్యానికి, ఐక్యతకు ప్రతీక అని, గుట్టపై సెల్యూట్ చేయడం ద్వారా దేశభక్తి, కార్మికుల ఐక్యతను చాటవచ్చని నాయకులు పేర్కొన్నారు. జెండాలోని కాషాయం త్యాగాన్ని, తెలుపు శాంతి-స్వచ్ఛతను, ఆకుపచ్చ సంపద-విశ్వసనీయతను, మధ్యలోని అశోక చక్రం నిజాయతీని సూచిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, గౌతమ్, జునేద్, ఆరె నాగభూషణం, బూరుగుల హనుమంతరావు, బోలె, విశాల్, సాగర్, చోటే, దినేష్, దిలీప్, పృథ్వి, హరీష్, ఫాతిమా, సపురా, ప్రవీణ్, శివ, నిశాల్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు కొమరం భీం ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం



**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి**

**అడవి బిడ్డల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం**

**ఆదివాసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు అండగా ఉంటాం**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

ఆదివాసీ హక్కుల రక్షణకు, గిరిజన ప్రాంతాల సమగ్ర వికాసానికి నిరంతరం శ్రమిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద గల పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన అమరుడు కొమరం భీమ్ పోరాట పటిమ ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఏజెన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సుదీర్ఘ భూ సమస్యలు, పోడు భూముల వివాదాల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూనే, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అమరుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం




కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్(ఎస్ జీ ఎఫ్ )భద్రాద్రి ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ఇల్లెందు క్రాస్ రోడ్డు వద్ద ఆవిష్కరణ జరిగింది. ఆదివాసీల ఆరాధ్య దైవం,దివంగత కొమురం భీమ్ విగ్రహంనకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆదివాసీలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎస్ జీ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు చుంచు అంజమ్మ, కే .కళావతి, యశోద, లోతువాగు పంచాయతీ వార్డు మెంబర్ పద్దం ఉమా తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు

**- అమ్మవారికి బోనం సమర్పించిన లోగాని శ్రీనివాస్, కే. కళావతి**



కొత్తగూడెం ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగను కొత్తగూడెం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు నిర్వహించిన బోనాల ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ తెలంగాణ రాష్ట్ర లైఫ్ మెంబర్ కే. కళావతి బోనమెత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ రాణి, వార్డు సభ్యుడు లగడపాటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ అన్వర్, బీజేపీ కార్పొరేటర్ చెరకు భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు. బోనాల ఊరేగింపుతో శ్రీనగర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.

# జల్, జంగల్, జమీన్ హక్కులను కాపాడుకుందాం

**పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి**

**అటవీ చట్టాల సవరణ కుట్రలను తిప్పికొడతాం**

**కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ కే సాబీర్ పాషా**




లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

అడవి, భూమి, ఆత్మగౌరవం కోసం గిరిజనులు సాగించిన వీరోచిత పోరాటాలను కొనసాగిస్తూ, హక్కుల పరిరక్షణకు



ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో ఉన్న విప్లవ వీరుడు కొమరం భీమ్ విగ్రహానికి సిపిఐ నాయకులతో కలసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాలుగా అడవినే నమ్ముకుని జీవిస్తున్న గిరిజనుల హక్కులను కాలరాచేలా పాలకుల తీరు ఉందన్నారు. సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేసి గిరిజన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు జరుగుతున్న కుట్రలను ప్రజలంతా కలిసికట్టుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జల్, జంగల్, జమీన్ కోసం ప్రాణాలర్పించిన కొమరం భీమ్ వీరోచిత పోరాట స్ఫూర్తితో గిరిజనుల ఆత్మగౌరవ రక్షణకు, హక్కుల సాధనకు భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# 12వ వేజ్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలి

**నేడు కొత్తగూడెం జీఎం కార్యాలయం వద్ద ధర్నా**

**ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్మికులు భారీగా తరలిరావాలి : ఎండీ రజాక్**

కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)



సింగరేణి సంస్థలో 12వ వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం వద్ద సాయంత్రం 3 గంటలకు ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 12వ వేజ్ బోర్డు ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నాకు ఐఎన్‌టీయూసీ సెంట్రల్, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ కార్యదర్శులు, ఇన్‌చార్జీలు, కమిటీ సభ్యులు, సూపర్‌వైజర్లు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎండీ రజాక్ పిలుపునిచ్చారు. జేఏసీ సభ్యులు, సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ సభ్యులు, ఫిట్ కార్యదర్శులు, ట్రెజరర్లు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్ అయిన 12వ వేజ్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**కొమరం భీం విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించిన ఎమ్మెల్యే కూనంనేని**

**కొమరం భీం సర్కిల్‌గా నామకరణం..**

**ఆదివాసీ జెండా ఆవిష్కరణ**

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

ఆదివాసీ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొమరం భీం సర్కిల్ వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన విప్లవ వీరుడు కొమరం భీం పునర్నిర్మిత విగ్రహాన్ని ఎమ్మెల్యే కూనంనేని పునఃప్రతిష్ఠించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా సదరు



ప్రాంతాన్ని 'కొమరం భీం సర్కిల్'గా నామకరణం చేశారు. ఆదివాసీ నాయకులు కొమరం బుచ్చయ్య, కుంజ సమ్మయ్య ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ సంప్రదాయ పాటలు, నృత్యాలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మా రింది. అనంతరం జరిగిన సభలో ఆదివాసీ స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆత్మగౌరవ పోరాటాలకు కమిటీ ఎల్లప్పుడూ అం డగా ఉంటుందని తెలిపారు. 'జల్, జంగల్, జమీన్' కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన అమరవీరుడు కొమ రం భీం ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగా లని నాయకులు కోరారు. ఈ వేడుకల్లో ఆదివాసీ తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, ఆదివాసీ సోదర సోదరీ మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి కార్మికుడు కదం తొక్కాలి

**జైల్‌భరోను జయప్రదం చేయాలి**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్**



కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

కార్మికులు, కర్షకుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న పోరాటంలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆగస్టు 10న జైల్‌భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలోని కార్మికుల షాపింగ్ మాల్స్, పని ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు మెరుగైన కూలి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని రమేష్ అన్నారు. ఆగస్టు 10న కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించే భారీ ధర్నా, జైల్‌భరో కార్యక్రమానికి వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు లిక్కి బాలరాజు, నాయకుడు నసూర్ పాషా, వివిధ షాపింగ్ మాల్స్ కార్మికులు పాల్గొన్నారు.

# సాగుదారులపై దాడులు దౌర్జన్యాలను ప్రతిఘటించాలి

**ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుంట్రలను అడ్డుకుంటాం**

**గ్రామీణ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు విఫలం**

**ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను సమిష్టిగా అడ్డుకుందాం**

**ఇల్లందు, గుండాల ప్రాంతాల్లో నూతన భూగర్భగనులు ఏర్పాటు చేయాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**ఏజెన్సీ మండలాల్లో ఉత్సాహంగా నాలుగో రోజు ప్రజాచైతన్య యాత్రలు**




లక్ష్మీదేవిపల్లి (తెలంగాణ వాణి)

ఏజెన్సీ గ్రామాలతో మిళితమైవున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులకు వారు సాగు చేసుకుంటున్న భూములపై తక్షణమే హక్కులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర నాలుగో రోజైన ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టి పల్లిలో ప్రారంభమైంది. అక్కడ నుండి సంపత్ నగర్, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు మండలం, ఇల్లందు పట్టణాల మీదుగా యాత్ర ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా భూములను నమ్ముకుని జీవిస్తున్న పోడు సాగు దారులపై అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖలు కక్షపూరితంగా దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడటం దారుణమన్నారు. సాగు భూములను లాక్కోవడం అటవీ హక్కుల చట్టాన్ని తీవ్రంగా నీరు గార్చడమేనని మండిపడ్డారు. గ్రామీణ పేదలకు ఏకైక ఆధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని దశలవారీగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు సాగుతున్నాయని విమర్శించారు. ఏండ్లు గడుస్తున్నా మారుమూల గ్రామీణ ప్రాంతాలు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని, సరైన రోడ్డు మార్గాలు లేక ప్రజలు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ, దేశ సంపదను బడాబాబులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, కనీస మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణే ధ్యేయంగా బద్లావ్ జరూరీ హై నినాదంతో ప్రజా



చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబర్ 1న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, వి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, దేవరకొండ శంకర్, మండల కార్యదర్శులు దీటి లక్ష్మీపతి, కొమరం హన్మంతరావు, వాగబోయిన రమేష్, బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం । 10 । ఆగస్టు । 2026

# కోయగూడెం ఓసీ-3 బ్లాక్ నుంచి అరబిందో ఫార్మాకు విముక్తి కల్పించాలి

## సింగరేణికే బ్లాక్ దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు

కొత్తగూడెం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)



సింగరేణికి చెందిన కోయగూడెం ఓసీ-3 బ్లాక్ సింగరేణి సంస్థకే దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు కోరారు.కోయగూడెం ఓసీ-3 బ్లాక్‌ను నాలుగేళ్ల క్రితం టెండర్ ద్వారా అరబిందో ఫార్మా సంస్థ దక్కించుకున్నప్పటికీ, పలు కారణాలతో బొగ్గు వెలికితీత చేపట్టలేదని ఆయన తెలిపారు. ఈ బ్లాక్ 1/70 చట్ట పరిధిలో ఉండటంతో పాటు కేసులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో టెండర్‌ను రద్దు చేయాలని సీఐటీయూ గతంలోనే డిమాండ్ చేసిందన్నారు. తాజాగా బ్లాక్‌ను రద్దు చేసినందుకు సీఐటీయూ హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. భవిష్యత్తులో మళ్లీ రీ-టెండర్ పిలిస్తే మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ తరహాలో కోయగూడెం ఓసీ-3ను సింగరేణి దక్కించుకునేలా అన్ని కార్మిక సంఘాలు, సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం సమష్టిగా కృషి చేయాలని కోరారు. బ్లాక్‌ను సింగరేణికి దక్కించుకునే పోరాటాల్లో కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అలాగే సత్తుపల్లి ఓసీ-3 బ్లాక్ విషయంలోనూ ప్రైవేటు సంస్థకు ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో, బ్లాక్‌ను రద్దు చేసి సింగరేణికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని మంద నరసింహారావు డిమాండ్ చేశారు.సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడటంతో పాటు సంస్థ భవిష్యత్తును పరిరక్షించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం, కార్మిక సంఘాలు కలిసి పనిచేయాలని ఆయన కోరారు.

# గిరిజనులే ఈ దేశానికి మూలవాసులు : ఎమ్మెల్యే కూనంనేని

## ఘనంగా ప్రపంచ గిరిజన దినోత్సవం

## జీఓ నం.3 అమలు, గిరిజన చట్టాల పరిరక్షణకు భారీ ర్యాలీ

చుంచుపల్లి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చుంచుపల్లి మండల కేంద్రంలోని చుంచుపల్లి తండాలో 32వ ప్రపంచ గిరిజన ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. లంబాడి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య మంగీలాల్ నాయక్ అధ్యక్షత వహించారు.జీఓ నం.3ను అమలు చేయాలని, గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పలువురు నాయకులు గిరిజనుల హక్కులు, సమస్యలపై ప్రసంగించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గిరిజనులే ఈ దేశానికి మూలవాసులని అన్నారు. ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి



ఒక్కరిపై ఉందన్నారు. బంజారా, ఆదివాసీ భవనాలకు నిధులు, స్థల సేకరణ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే లంబాడి, ఆదివాసీలకు కమ్యూనిటీ భవనాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తెగల సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో చరిత్ర, ప్రత్యేకత ఉందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ 78 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలోనూ షెడ్యూల్ ప్రాంత గిరిజనులకు విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ నం.3ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో గత ఆరు సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయని, నిరుద్యోగం పెరిగిందని అన్నారు.షెడ్యూల్ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగాలను స్థానిక గిరిజనులతోనే భర్తీ చేసేలా ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టాన్ని వెంటనే తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. 1/70, పేసా చట్టాల పరిరక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చి అధికారిక గుర్తింపు కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని కోరారు.గిరిజనుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి భారీ ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ వీరన్న నాయక్, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య జనార్దన్ నాయక్, మాజీ సర్పంచులు కున్ సోతు రాంచందర్ నాయక్, బానోత్ గోవిందు, మలోత్ రాజా, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు మోహన్ నాయక్, ఉపాధ్యక్షుడు గూగులోతు రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

## మంత్రి సీతక్క చేతుల మీదుగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

## ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట, ఆగస్టు 9 (తెలంగాణ వాణి):



అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కలిసి శ్రీకారం చుట్టారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం గిరిజన విద్యార్థులకు ఉపయోగపడేలా గిరిజన విద్యార్థుల కేంద్రం వద్ద రూ.25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం దమ్మపేట మండలం మారప్పగూడెంలో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి, అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.నాచారం గ్రామంలో సుమారు రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధితో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.అనంతరం నాగుపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చిన్నారులకు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడంతో పాటు మహిళలు, పిల్లలకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ దమ్మపేట మండలంలోని గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. మంత్రి సీతక్క సహకారంతో నియోజకవర్గంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించి, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జారె పేర్కొన్నారు.కార్యక్రమాల్లో జిల్లా, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే న్యాయం

## కళాకారుడు కాంపెల్లి వంశీ పాదయాత్రకు పాల్వంచలో ఘన స్వాగతం

## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

పాల్వంచ, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సరైన న్యాయం జరుగుతుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమ కారుడు, కేవీ కళాబృందం అధ్యక్షుడు కాంపెల్లి వంశీ చేపట్టిన పాదయాత్ర పాల్వంచకు చేరుకుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా చేపట్టిన ఈ పాదయాత్రకు ఆగస్టు 5న ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెంలోని రామాలయం నుంచి భద్రా



చలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయం వరకు కొనసాగుతోంది.పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు కాంపెల్లి వంశీకి ఘన స్వాగతం పలికి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వంశీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేపీ జగన్నాథపురంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమ కళాకారుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. పాదయాత్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న సమస్యలను తమ వంతుగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, ఉద్యమ కళాకారులకు తగిన గుర్తింపు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి, కొత్వాల విమలాదేవి, బాలు నాయక్, దంతెబోయిన నరేష్, వేగినాటి భవిత, సీరపు సుగుణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జలీల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండం వెంకన్నగౌడ్, పులి సత్యనారాయణ, కందుకూరి రాము, బత్తుల వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, గుర్రం వెంకటరత్నం, దస్తగిరి, పట్టా వీరకుమార్, ఉండేటి శాంతివర్ధన్, దున్నపోతుల రవి, చింతలచెరువు రమేష్, సాధం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

## ఏళ్ల తరబడి నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తిని వెంటనే ప్రారంభించాలి

## మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ ప్రాజెక్ట్‌పై చొరవకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి అభినందనలు

## బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కేలా చొరవ చూపిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డికి సింగరేణి కార్మికుల తరఫున ఏబీకేఎంఎస్, బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అదే తరహాలో దీర్ఘకాలంగా వినియోగంలోకి రాని కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటా యించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.ఈ మేరకు ఏబీకేఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సం ఘం అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వద్దేపల్లి కుమార్‌స్వామి తదితరులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.మాధవ నాయక్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి యాజమాన్యాన్ని బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియలో పాల్గొనకుండా అడ్డుకుని, ప్రైవేటు సంస్థలకు కేటా యించేలా నిర్ణయాలు తీసుకుందని ఆరోపిం చారు. సింగరేణికి కొత్త గనులు అందుబాటులోకి రాకపోవ డంతో ప్రస్తుతం ఉన్న





గనుల బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని, కొన్ని గనులు మూసివేత దశకు చేరుకోవడంతో ఉత్పత్తి తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రైవేటు సంస్థలకు కేటాయించిన కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బ్లాకుల్లో ఇప్పటివరకు ఉత్పత్తి ప్రారంభం కాకపోవడానికి భూసేకరణ సమస్యలు, చట్టపరమైన వివాదాలు, ఏజెన్సీ ప్రాంత నిబంధనలు, స్థానిక సమస్యలు, అనుమతుల్లో జాప్యం తదితర కారణాలు ఉన్నా యని తెలిపారు.

### ఇల్లందు ప్రాంతానికి కీలకం

సింగరేణి బొగ్గు ఉత్పత్తికి పుట్టినిల్లైన ఇల్లందు ప్రాంత భవిష్యత్తుకు కోయగూడెం ఓసీ-3 కీలకమని మాధవ నాయక్ అన్నారు. కొత్త గనులు లేకపోవడంతో కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేయాల్సి వస్తోందని, దీంతో స్థానిక ఉపాధి అవకాశాలతో పాటు ప్రాం తీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతోందని తెలిపారు.ఈ రెండు బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే సంస్థకు ఇప్పటికే ఉన్న మౌలిక వసతులు, భారీ యంత్రాలు, రవాణా వ్యవస్థలు, స్థానిక భౌగోళిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు. బొగ్గు ఉత్పత్తి పెరగడంతో విద్యుత్ కేంద్రాలకు నిరంతర సరఫరా బలోపేతం అవుతుందని, కార్మికులకు ఉద్యోగ భద్రత, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రస్తుత కేటాయింపులపై సమగ్ర సమీక్ష నిర్వహించి, చట్టపరంగా సాధ్యమైన విధానంలో అవసరమైతే డీ-అలోకేషన్ చేసి, పునఃకేటాయింపు లేదా పునఃవేలం ద్వారా సింగరేణికి అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు విషయంలో చూపిన చొరవను కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 విషయంలోనూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కొనసాగించి సింగరేణికి బ్లాకులు దక్కేలా చర్యలు తీసుకోవాలని మాధవ నాయక్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు పులి రాజారెడ్డి, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వద్దేపల్లి కుమార్‌స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జీవీ కృష్ణారెడ్డి, కోశాధికారి సాయి వేణి సతీష్, ఇల్లందు ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ, భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు సుజేందర్, భూపాలపల్లి కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బర్లగూడెంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

టేకులపల్లి:తెలంగాణవాణి,ఆగస్టు9



బర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.గ్రామ సర్పంచ్ సుగుణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రతినిధులు మాట్లాడుతూ...ఆదివాసీల విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను ఉద్ఘాటించారు.జల-జంగల్-జమీన్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీల సమగ్ర వికాసానికి,గ్రామ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ ఈసం కన్నారావు,వార్డు సభ్యుడు ప్రశాంత్, లక్ష్మీనారాయణ,వివిధ సంఘాల నాయకులు,గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో హక్కుల సాధనకు పోరాడాలి

## రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మడేలయ్య ఆషాఢ బోనాల జాతర

## భక్తిశ్రద్ధలతో మడేలయ్యకు బోనాలు సమర్పించిన రజకులు





లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)

బానిసత్వపు సంకెళ్లను తెంచుకుని రజకుల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని రజక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీనగర్ గ్రామపంచాయతీ నుంచి కొత్తగూడెం మున్సిపల్ రాజీవ్ పార్కు సమీపంలోని రజకుల కమ్యూనిటీ హాల్ వరకు ఆదివారం మడేలయ్య ఆషాఢ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. రజక కులస్తులు సంప్రదాయబద్ధంగా బోనాలను తీసుకువచ్చి మడేలయ్యకు సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో రజకులు భక్తిశ్రద్ధలతో మడేలయ్యకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సమాజంలో రజకులపై ఉన్న వివక్ష తొలగాలని, తమ హక్కుల సాధన కోసం రజకులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రజకుల సంక్షేమం కోసం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. రజకుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు రజక కులస్తులంతా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, రజక సంఘం నాయకులు నేరెళ్ల రమేష్, సుంకర అజిత్, దురిశెట్టి కుమార్, భూస రాజు, జంగపల్లి రాజు, రాచకొండ హరి, సుంకర శేఖర్, సీమకుర్తి రామకృష్ణ, వెంకటేష్, కందుకూరి ఈశ్వర్, రాగళ్ల ప్రవీణ్, సర్వేష్, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



RNI NO. APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
సోమవారం | 10 | ఆగస్టు | 2026

## ములకలపల్లిలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**సాంస్కృతిక నృత్యాలు, ర్యాలీ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం**



**అశ్వరావుపేట ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**

ములకలపల్లి మండల కేంద్రం లో ఆదివాసి సంఘాల ఆధ్వ ర్యంలో ప్రపంచ ఆదివాసి దినో త్సవాన్నిపురస్కరించుకొనిఆదివాసి కొమ్ము నృత్యాలు సాంప్ర దాయనృత్యాలతోబారి సాం స్కృతిక ర్యాలీ నిర్వహించా రు.అనంతరం ఆదివాసి సేన కార్యాలయసభస్థలం ప్రాంగణం లో ఆదివాసి సంఘాల జేఏసీ జెండానుఆవిష్కరణ కార్యక్ర మం ఏర్పాటు చేశారు.మండల వ్యాప్తంగా ఉన్నటువంటి సర్పం చ్ లుపెద్దలు జెండా ఆవిష్కర ణ చేయడం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులు గా హాజరుఅయినతెలంగాణ ఆది వాసిసంఘాల ఐక్య కార్యాచర ణ కమిటీవర్కింగ్ ప్రెసిడెం ట్ న్యాయవాదిఊకె రవి ఆదివాసి సంఘాలఐక్యకార్యాచరణ కమి టీ అధికారప్రతినిధిసోయంకన్న రాజుపాల్గొనిమాట్లాడుతూఅన్ని ఆదివాసి సంఘాలు కలవ డం శు భపరిమణమని అలాగే ఆదివాసి హక్కులు చట్టాలు అ మలు కోసం ప్రతి ఒక్కరు పోరా టం చేయవలసిన అవసరం ఉ న్నదని,అలాగే చట్టాల అమలు కోసం కోట్లాడవలసిన అవసరం ఉందని తెలియజేసారు.రోజు రోజుకు హక్కులు కోల్పోతు న్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మం డలంలో ఉన్న అన్ని గ్రామ పం చాయతీల సర్పంచ్ లు చంద్ర లేఖ,వాడే రాములు,సోడే చై తన్య,కోర్స ఆదిలక్ష్మి,మాజీ స ర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధు లు, జేఏసీ నాయకులు కొండ్రు సుందర్ రావు,మడకం చిరుమ ప్ప,కారం సుధీర్,వాడే నరసిం హారావు,పాయం నరసింహారా వుకుంజరాంబాబుసోడే శ్రీను దుబ్బ భాస్కర్,కీసరి నాగేష్ ప ద్దం నరేష్ తదితరులు యువ త,మహిళలు,ప్రజలు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు.

## జమ్మిగూడెంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**ఆదివాసీ జెండా ఆవిష్కరణ.. నాయకుల చిత్రపటాలకు నివాళులు**

**విద్యతోనే ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలి: మాజీ ఎమ్మెల్యే తాటి**



**అశ్వారావుపేట, ఆగస్టు 9 (తెలంగాణ వాణి):**

అశ్వారావుపేట మండలంలోని జమ్మిగూడెంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించి, ఆదివాసీ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయజ్యోతి, కాసాని పద్మ, చంద్ర మోహన్, వగ్గెల పూజ తదితరులు హాజరయ్యారు. ఆదివాసీ చిన్నారులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ యువత విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, విద్య ద్వారా ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యలో రాణించి సమాజ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జమ్మిగూడెంలో నిర్వహించిన వేడుకలు ఆదివాసీల ఐక్యతను చాటిచెప్పడంతో పాటు విద్యా ప్రాధాన్యతను తెలియజేసేలా సాగాయి.కార్యక్రమంలో జమ్మిగూడెం సర్పంచ్ మిద్దిన వెంకట నరసమ్మ, ఉపసర్పంచ్ దండి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు మిద్దిన కొండయ్య, మిద్దిన రాములు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కాశీ కలహస్తి, ఇస్లావత్ లక్ష్మి, జుజ్జూరపు శ్రీరామమూర్తి, ఆరేపల్లి గోవింద్, మోటూరి మోహన్, గుడవర్థి వెంకటేశ్వరరావు, అంకత మల్లికార్జునరావు, కేశప్పగూడెం సర్పంచ్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న మినీ స్టేడియం

**నియోజకవర్గ స్థాయిలో ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు**

**అశ్వారావుపేట, ఆగస్టు 9 (తెలంగాణ వాణి):**





ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వేడుకలకు అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని మినీ స్టేడియం ముస్తాబవుతోంది.వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, మండల యూత్ నాయకుడు జూపల్లి ప్రమోద్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.మైదానం సిద్ధం చేయడం, వేదిక ఏర్పాటు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలపై అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.ఈ పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్ దిలీప్‌రెడ్డి, ఆర్అండ్‌బీ డీఈ ప్రకాష్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మిండా హరిబాబు, తిరుమలశెట్టి వెంకన్నబాబు, రోడ్ కాంట్రాక్టర్ అప్పారావు, సూరనేని ఫణి, దండా బత్తుల రమేష్, మున్సిపల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుపులేటి ఫణీంద్రతో పాటు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ సమాజం అభివృద్ధి వైపు అడుగులు వేయాలి

**కొమరం భీమ్ స్ఫూర్తితో హక్కుల సాధనకు ముందుకు సాగాలి: మంత్రి సీతక్క**

**అశ్వారావుపేట, ఆగస్టు 9 (తెలంగాణ వాణి):**





ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రింగ్‌రోడ్ సెంటర్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసీ సమాజానికి ప్రత్యేకమైన జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు దేశానికి గొప్ప వారసత్వమని అన్నారు. అడవిని తల్లిగా భావించి ప్రకృతితో మమేకమై జీవిస్తున్న ఆదివాసీలు అటవీ సంపద పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన కొమరం భీమ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు. ఆదివాసీలు తమ హక్కుల సాధన కోసం చైతన్యంతో, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**విద్యతోనే అభివృద్ధి**

ఆదివాసీ సమాజ అభివృద్ధికి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని, ఉన్నత విద్యతోనే సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. యువత విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని పోటీ పరీక్షలకు సిద్ధమై ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు విద్య, ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. మహిళల్లోని ప్రతిభను వెలికితీసేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**హక్కులపై అవగాహన పెంచుకోవాలి**

ఆదివాసీ కుటుంబాలు భూమి, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సీతక్క సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.ఆదివాసీ భాషలు, కళలు, నృత్యాలు, జానపద సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని సూచించారు. ప్రకృతి సంపదను కాపాడుతూనే అటవీ ఉత్పత్తుల ఆధారంగా యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.చైతన్యం, విద్య, ఐక్యతతోనే ఆదివాసీ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కేవలం వేడుకలకు పరిమితం కాకుండా సమాజ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక స్థానం

**హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి: ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**గిరిజన సంక్షేమానికి ఐటీడీఏ ద్వారా విస్తృత కార్యక్రమాలు: పీవో బి. రాహుల్**

**భద్రాచలం, ఆగస్టు 9 (తెలంగాణ వాణి)**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంలోని ఆదివాసీ గిరిజన భవన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆదివాసీ ఉద్యమ వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలిఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ అడవులు, వాగులు, వంకలు, ప్రకృతి సంపదను కాపాడుకుంటూ జీవిస్తున్న ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ప్రత్యేకమైనవని అన్నారు. అల్లూరి సీతారామరాజు, గంటం దొర, మల్లు దొర, కొమరం భీమ్ వంటి ఆదివాసీ వీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గిరిజన సంక్షేమానికి ఐటీడీఏ ద్వారా విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఉద్దీపకం వర్క్‌బుక్స్, కెరీర్ గైడెన్స్, సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, ఐఐటీ, ఎన్ఐటీ వంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరుస్తున్నామని, చర్లలో ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలు కల్పించి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. పేద గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు, భూ సమస్యల పరిష్కారం, పట్టాల పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.గిరిజన యువతకు నైపుణ్య శిక్షణఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఏడాది జీపీఎస్ పాఠశాలల్లో సుమారు 800 మంది కొత్త విద్యార్థులు చేరారని చెప్పారు. కెరీర్ గైడెన్స్, టీఎల్ఎం మేళాలు, క్విజ్‌లు, ఏకపాత్రాభినయం, వేషధారణ, కవితా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తున్నామని తెలిపారు.కోయ భాష అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, గిరిజనులకు సంబంధించిన దరఖాస్తులు, ధ్రువపత్రాలు, ఆహ్వాన పత్రాలను కోయ భాషలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రాహుల్ తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం గ్రంథాలయాల అభివృద్ధి, పుస్తకాల పంపిణీ చేపడుతున్నామన్నారు.నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో సుమారు 2 వేల మందికి వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ట్రైబల్ మ్యూజియం, భద్రగిరి మార్ట్‌లకు మంచి ఆదరణ లభిస్తోందని, గిరిజనుల గట్టు, గోత్రాలు, కట్టుబాట్లు, ఇలవేల్పుల చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు.అమరవీరుల స్థూపాలకు నివాళులుప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆదివాసీ సంఘాల నాయకులు అంబేద్కర్ కూడలి సమీపంలోని ఆదివాసీ అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ గేయం ఆలపించి ప్రతిజ్ఞ చేశారు. ఆదివాసీ జెండాను ఆవిష్కరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఐటీడీఏ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.గిరిజన గ్రామాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పీవో బి.



రాహుల్, డేవిడ్ రాజ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని గిరిజన ఐక్య కార్యవేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఏవో సున్నం రాంబాబు, ఏసీఎంవో రమేష్, ఏటీడీవో రాధమ్మ, ఈఈ మధుకర్, ఆర్‌సీవో అరుణకుమారి, డీఎం జీసీసీ సమ్మయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, ఏపీవో పవర్ వేణు, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, మాజీ ఎంపీ మీడియం బాపూరావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర, గిరిజన సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం

**- ఆదివాసీ సంస్కృతి,సంప్రదాయాలను కాపాడాలి:కల్తీ సత్యనారాయణ**

**టేకులపల్లి:తెలంగాణవాణి,ఆగస్టు9**

టేకులపల్లి మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జాతీయ కో-కన్వీనర్ కల్తీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.1982 ఆగస్టు 9న జెనీవాలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఆదివాసీల తొలి కార్యవర్గ సమావేశం జరిగిందని తెలిపారు.దీనికి గుర్తుగా 1994లో 147 దేశాల ఆమోదం తో ఆగస్టు 9ను ప్రపంచ ఆదివాసుల దినోత్సవంగా ప్రకటించారని పేర్కొన్నారు.ఆదివాసీల సంస్కృతి,సంప్రదాయాలను గౌరవించడంతో పాటు వారి అస్తిత్వాన్ని కాపాడాలని,భవిష్యత్ తరాలకు ఆదివాసీ హక్కులు,చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఆస్పత్రు లు అందుబాటులో లేని రోజు ల్లో గ్రామీణ ప్రాంతాల్లో తల్లి,బిడ్డల ప్రాణాలను కాపాడిన ఆదివాసీ మంత్రసానుల సేవలను గుర్తించాలని కోరారు.ఆదివాసీ సంప్రదాయ వైద్యులు తమ అనుభవం, జ్ఞానంతో మూలికా వైద్యం ద్వారా ఎంతో మందికి ఆరోగ్యాన్ని అందించారని తెలి పారు.ఆదివాసీ గ్రామాల్లో ఇప్పటికీ సేవ



లందిస్తున్న సంప్రదాయ వైద్యులు,మంత్రసానులను గుర్తించి ఘనంగా సన్మానించాల ని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు,తుడుం దెబ్బ మండల కార్యదర్శి ఈసం శివ,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు దుర్గారా పు వీరభద్రం,జోగ యాదగిరి దొర,గొగ్గల బుచ్చయ్య పటేల్,జోగ శ్రీను,గొగ్గల చిన్న రాములు,దుర్గారావు నాగయ్య, మహిళలు ఆలెం భూలక్ష్మి,జోగా భవాని,కల్తీ భద్రమ్మ,దుర్గారాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కొమురం భీమ్ విగ్రహావిష్కరణ



**చర్ల, ఆగస్టు 09 (తెలంగాణ వాణి):**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు పొదెం వీరయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ ప్రజలు సంప్రదాయ మేళతాళాలు, నృత్యాలతో పొదెం వీరయ్యకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ సమాజం యొక్క నిష్కల్మషమైన మనస్తత్వం, స్వచ్ఛమైన సంప్రదాయాలు, సంస్కృతి, ఆత్మీయత, మంచితనం దేశానికి గొప్ప ఆదర్శమని అన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కొమురం భీమ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తి ఆదివాసీ యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.విగ్రహాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆదివాసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.